కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

ధారూర్ డిసెంబరు16,ప్రభాతవార్త : ధారూర్ మండల కేంద్రంలో పటు గట్టేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ శనివారం పరిశీలించారు. తేమ,తుకం పట్ల అప్రమత్తంగా ఉండాలని సొసైటీ నిర్వాహకులకు సూచించారు.లారీల కొరత ఉండకుం డా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడు తూ... పత్తి పంట సాగు చేసిన రైతులు సిసిఐలో పత్తిని అమ్ముకోవాలని రైతులకు సూచించారు.పత్తి పంట సాగు చేసిన రైతు వ్యవ సాయ విస్తీర్ణ అధికారి దగ్గర ఆన్‌లైన్‌లో లేకపోతే పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డుతో సంప్ర దించాలని కోరారు. సీఈవో నర్సింలు,ఏఈవో సంజీవ్,రాథోడ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ సీపీని కలిసిన జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

రాచకొండ సీపీ సుధీర్‌బాబుకు పుష్పగుచ్చం అందజేస్తున్న శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: రాచకొండ పోలీస్ కమీష నర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.సుధీర్‌బాబును శనివారం మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి కలిశారు. నేరెట్‌మెట్ వాయుపురిలోని కమీషనరేట్ కార్యాలయంలో సీపీగా చార్జ్ తీసుకున్న సందర్భంగా మేడ్చల్ జడ్పీ చైర్మన్ శరత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శాంతి, భద్రతల పరిరక్షణకు జిల్లా లోని ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకారం అందించాలని సీపీ కోరినట్లు తెలిపారు. ఇంతకుమందు జాయింట్ సీపీగా బాధ్య తలు నిర్వహించిన సుధీర్‌బాబుకు ప్రభుత్వం రాచకొండ కమీషనరేట్ పరిధి బాధ్యతలు అప్పగించడం పట్ల శరత్‌చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మేడ్చల్ జిల్లా పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జడ్పీచైర్మన్ వెంట ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 16. ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చం ద్రారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, చెక్కులను 22 మంది లబ్దిదారులకు శనివారం జడ్పీ చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ రాష్ట్రంలో పేద ప్రజలను ఆదుకునే విదంగా ప్రభు త్వం కృషి చేయనున్నదని, పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసి సహకారం అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ సహ యం పొందిన వారు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పి టిసి శైలజా విజయనందరెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, ఎంపి డిఓ పద్మావతి, సిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎంపిటిసి సభ్య లు కుమార్ యాదవ్, అనూప శ్రీకాంత్‌రెడ్డి, రఘు, సర్పం చ్‌లు నర్మదా గోపాల్‌రెడ్డి, గీత భాగ్యరెడ్డి, సురేందర్ ముదిరా జ్, శ్యామల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో....

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీ ము బారక్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలోని 29 మంది లబ్ధిదారు లకు ఈ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ శైలజ, మున్సిపల్ కౌన్సిలర్లు కౌడె మహేష్, గణేష్, స్వామి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నవీన్‌ఎడ్డి, మహబూబ్ అలీ, గీత, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు శ్రవణ్ కుమార్, మల్లేష్ గౌడ్, రవీందర్, నాగరాజు, నరేందర్, రఫీ, మున్సిపల్ డీఈ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఈ నెల 18న ప్రజా దర్బార్

మేడ్చల్, డిసెంబర్ 16. ప్రభాతవార్త : మేడ్చల్ మండల పరిష త్ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన ప్రజా దర్బార్‌ను నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పద్మావతి ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో 18న సోమ వారం ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అధ్యక్షతలను జరుపబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చు కుని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: ఎంపిపి

కిక్ బాక్సింగ్ విజేతలను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శ న్‌రెడ్డి అన్నారు. డెస్ట్రాయ్‌స్మాన్ కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు బంగారు, రజిత పతకాలను గెలుచుకోగా ఎంపిపి వారిని శాలువాలతో సన్మానించారు. వరంగల్ ఇండోర్ స్టేడి యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో నాగారం మున్సిపల్ డెస్ట్రాయ్‌స్మాన్ కిక్ బాక్సింగ్ అకాడమీలో మేడ్చల్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసి యేషన్ అధ్యక్షులు వై.రాజు, కోచ్ గుండె అరుణ్ ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ఆటతీరును ప్రదర్శిం చారు. విద్యార్థులు 11 గోల్డ్‌మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్, రెండు బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. ఈసందర్భంగా వారిని ఎంపిపి సుర్శన్‌రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో చాప భాస్కర్, భూపాల్‌రెడ్డి, చీర వినోద్, క్రిష్ణప్రియ, బాలుయాదవ్, సత్యనారాయణరెడ్డి, వేణుగోపాల్, కిరణ్, అఖిల్, మహేశ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో వీధి కుక్కల పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: వీధి కుక్కల నివారణకు కుటుంబ నియంత్రణ చేయిస్తున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో వీధి కుక్కలను బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో అన్నోజిగూడలోని సాయి నగర్ కాలనీ, శ్రీ లక్ష్మీనర్సింహా కాలనీ, సత్యసాయి నగర్ తదితర కాలనీల్లో పర్యటించి 16 కుక్కలను పట్టుకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూండటంతో చిన్న పిల్లలతో పాటు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పట్టుకున్న కుక్కలను జూబ్లిహిల్స్‌లోని జంతు దవాఖానలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు నల్లవెల్లి లక్ష్మీ, చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బ్లూ క్రాస్ సంస్థ సభ్యులు ప్రవల్లిక, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల సేకరణను పర్యవేక్షించిన చైర్మన్ బి.కొండల్ రెడ్డి

భారత్ వికసిత్ సంకల్ప యాత్ర ప్రారంభం

గవర్నర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ గౌతమ్
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 16, ప్రభాతవార్త

బొమ్మరాసిపేట్ గ్రామంలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర ను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ లాంఛనంగ ప్రారంభించారు. శనివారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగ విచ్చే సిన రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌత మ్, డిసిపి శబరీష్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఎం పిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సర్పంచు ఎం.గీతమహేందర్, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపి టిసి ఎస్.ఇందిర, ఉపసర్పంచు, వార్డుసభ్యులు,పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు ఘనంగ స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు ప్రజలను సంతోషపరుస్తున్నాయని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి జనవరి 26వరకు భారత్ వికసిత్ సంకల్ప యాత్ర రథాల ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జిల్లా వ్యాప్తంగ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయుష్మాన్ భారత్, గరీబ్ కల్యాణ్, అన్న యోజన, దీన్ దాయల్ అంత్యోదయ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జీవనజ్యోతి భీమా యోజన వంటి పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయం ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేసి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామానికి భారత్ వికసిత్ సంకల్ప యాత్ర రథం వెళ్లేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అట్టడుగు వర్గాల స్థాయికి చేరుకోవాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని అన్నారు. పేదలకు లబ్ధి చేకూరేలా అధికా రులు కృషి చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు అం దేలా చూడాలని కలెక్టర్ అన్నారు. భారత ప్రభుత్వం పేద ప్రజలకు మౌళిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, ఆర్థిక సహా యం, ఎల్పీజి గ్యాస్ కనెక్షన్లు, ఇళ్లు, ఆహారభద్రత, పౌష్టికా హారం, విద్య, వైద్యం, స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన విద్య అందించటంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ అన్నారు. దేశ వ్యాప్తంగ నిర్వహిస్తున్న యాత్రల సందర్భంగ జిల్లాకు కూడ ప్రచార రథాలు రావటం జరిగిందని అన్నారు. శనివారం నుంచి వచ్చే నెల జనవరి 26వ తేదీ వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. గ్రామపంచాయతీలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విధంగ వాహనం వారీగ రూట్ మ్యాప్, కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సందేశం, ఆడియో,వీడియోతో పాటు కేంద్ర ప్రభుత్వ పథ కాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ శాంత మను, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొనగా, ఈ కార్యక్రమానికి నోడల్ అధికారులు జడ్పీసిఇఓ దేవస హాయం, ఎల్డీఎం శ్రీనివాసులు, జిల్లా సివిల్ సప్లయి అధికా రిణి విజయలక్ష్మి, డిపిఓ రమణమూర్తిలు వ్యవరిస్తారని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బొమ్మరాసిపేట్‌లో జరిగిన కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట మండల తహసీ ల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ జి.వాణి, జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ అమరం మోహ న్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు వి.హృదయ్‌కు మార్, కె.యాదగిరి, పలువురు గ్రామ నాయకులు రవికిర ణ్‌రెడ్డి, సత్యనారాయణ, మరి కొందరు గ్రామ నాయకులు పలువురు పాల్గొన్నారు.

బొమ్మరాసిపేట్ గ్రామాన్ని సందర్శించిన గవర్నర్ తమిళిసైకి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ గౌతమ్, డిసిపి శబరీష్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

ఆడ పిల్లకు అత్యున్నత స్థానం కల్పిద్దాం : డీడబ్ల్యూఓ

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ. లలితకుమారి

వికారాబాద్,డిసెంబర్ 16, ప్రభాతవార్త: తల్లిదండ్రులు ఆడ పిల్లకు అత్యున్నత స్థానం కల్పించేందుకు కృషి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లలిత కుమారి అన్నారు. శనివారం మహిళ, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మోమిన్‌పేట్ మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు మహిళా హక్కుల గురించి, మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆడ, మగ అనే వ్యత్యాసం చూపకుండా కుటుంబంలో ఇరువురిపై సమాన భావం కలిగి ఉండి ఉన్నత విద్యనభ్యసించేలా తల్లిదండ్రులు ఆడ పిల్లను ప్రోత్సహించాలన్నారు. ఆడ వారిని సంరక్షించుకునే బాధ్యత మన అందరిదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల్లో బేటి బచావో..బేటి పడావో భాగంగా ఆడపిల్లల్ని మనం కాపాడుకుని, వారికి మంచి విద్యనంధించాలన్నారు. పిల్లలు, మహిళలు వారికున్న హక్కుల గురించి, చట్టాల గురించి తెలుసుకోవాలని సూచించారు. గ్రామంలో పిల్లలు, వికలాంగులు, వృద్ధులకు ఏదైన సమస్యలు ఉన్న ఈ కింది హెల్ప్ లైన్ నెంబర్ లను సంప్రదిం చాలని తెలిపారు. 1098, చిన్నపిల్లల హెల్ప్ లైన్ నెంబర్, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్, 14567 వృద్ధుల ల హెల్ప్ లైన్ నెంబర్, 155326 వికలాంగుల హెల్ప్ లైన్ నెంబర్‌లు వారికి తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం పోస్టాఫీస్ ద్వారా అందించడం జరుగుతుందని, ఆడపిల్ల పుట్టిందని బాధపడకుండా చిన్నప్పటి నుంచే ఆడపిల్ల పేరు మీద సుకన్య సమృద్ధి స్కీం ద్వారా నెలకు 250 రూపాయలు నుంచి 1,50 లక్షలు రూపాయల వరకు జమ చేసినట్లయితే 21 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం వడ్డీ కలిపి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల మీద వివక్ష ఉండటం జరుగుతుందని, గర్భస్థ దశలోనే ఆడపిల్లల్ని చంపే ప్రయత్నం చేస్తున్నారని, అలా ఎవరైనా చేసినట్లయితే వారికి కఠిన శిక్షలు విధించబడుతుందని హెచ్చరించారు. చిన్న వయసులో ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసు కోవడం జరుగుతుందని, మహిళలు శారీరక ,మానసిక లైంగిక, వేధింపులు గురైతే 181 హెల్ప్ లైన్ నెంబరు కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.బలరాం, జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి, ఫైనాన్షియల్ లిటరసీ రాందాస్ సఖి సెంటర్ అడ్మిన్ యశోద, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ రాములు

ఆస్తి పంపకాల్లో అన్నదమ్ముల మధ్య గొడవ

అన్నపై తమ్ముడి దాడి.. చికిత్స పొందుతు మృతి
కేసు నమోదు..నిందితుడి అరెస్టు

కొడంగల్,డిసెంబర్ 16ప్రభాతవార్త

ఆస్తి పంపకాల్లో అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో తీవ్రగాయాలతో అసుపత్రిలో చికిత్స పొందుతు అన్న హన్మంతు మృతిచెందిన సంఘ టన మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంభందించి సీఐ రాములు కథనం మేరకు..మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన మాల భీమప్పకు మాల రాములు, మాల హన్మంతులు ఇద్దరు కుమారులు.అయితే ఆస్తి పం పకాల్లో ఇరువురు అన్నదమ్ములు గొడవ పడుతుండేవారు.ఈక్రమంలో ఈనెల 13న మధ్యాహ్నం ఆస్తివాటా డబ్బులు ఇప్పించాలని తల్లి లక్ష్మీమ్మను అడుగుతుండగా అదే సమయంలో తమ్ముడు మాల రాము లు తన దగ్గర ఉన్న కర్రతో అన్న హన్మంతును బలంగా కొట్టాడు.ఈ క్రమంలో అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయిన హన్మంతును మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఈనెల 14న ఉదయం మృతిచెందినట్లు సీఐ తెలిపారు.మృతుడు హన్మంతు భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శనివారం నిందితుడు మాల రాములును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాములు తెలిపారు.

అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

శంకర్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: అప్పుల భాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన గుల్బార్గా జిల్లా ఇండోల్ వాసి హనుమంతు (35) శంకర్‌పల్లి మండలంలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పుల బాధతో శనివారం ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. భార్య ఏసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులు తక్కువ.. ప్రయాణికులు ఎక్కువ

ఉచిన బస్సు ప్రయాణంతో పెరిగిన రద్దీ
బస్సుల సంఖ్య పెంచి బస్సుల్లో రద్దీని అరికట్టాలి

చేవెళ్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు టీఎస్ ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించింది. ఈ నెల 9వ తేదిన సోనియాగాంధీ జన్మదినం సందర్భం గా మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసిలో ఉచితంగా మహిళలకు ప్రయా ణించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆర్టీసి బస్ స్టేషన్‌లో బాలికలు, మహిళలు టీఎస్ ఆర్టీసి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించడానికి ఆసక్తిని చూ పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహాలక్ష్మి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం వల్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీబస్ సర్వీసులు ప్రారంభం తమకు వరమని అంటున్నారు. ఇది తమకు చెప్పలేని ఆనందం అని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చుతున్నారని మహిళలు అంటున్నారు. మరికొందరు మహి ళలు...ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా తమకు ఎంతోమేలు జరుగుతుందని చెబుతున్నారు. కాగా.. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు ల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు రద్దీ పెరుగుతుందని, ఆ బస్సుల సంఖ్య కూడా తక్కువగా ఉండడంతో ప్రయాణించడం కష్టమేనని, బస్సులు పెంచి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మహిళలు కోరుతున్నారు.

బస్‌లో స్థలంలేక ఫుట్‌బోర్డుపై వెళ్తున్న విద్యార్థులు

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

ఎండు గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు చిక్కిన ఇద్దరు నిందితులతో సీఐ మల్లయ్య తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాత వార్త: రైలు మార్గం ద్వారా గంజాయిని అక్రమంగా నగరానికి రవా ణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి దాదాపు 12 లక్షల రూపాయల విలువ గల 42 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసు కుంది. సంఘటన వివరాలు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీ స్‌స్టేషన్ సీఐ మల్లయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎస్‌టీఎఫ్ టీం, స్థానిక ఎక్సైజ్ పోలీసులతో కలిసి చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేప ట్టారు. ఈ క్రమంలో రైలు దిగి స్టేషన్ నుండి బయటకు ఇద్దరి వ్యక్తులు నాలుగు బ్యాగులతో రాగా పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద గల బ్యాగుల్లో నుండి 21 ఎండు గంజాయి ప్యాకెట్లు లభ్యమైనట్లు పోలీసులు తెలి పారు. 21 బ్యాగుల్లో ఒక బ్యాగు బరువు రెండు కిలోల చొప్పున గంజాయి ఉన్నట్లు తెలిపారు. మొత్తం 42 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన ఇద్దరు నింది తుల్లో అమ్రిత కుమారి (23), బీహార్ నివాసికాగా, మంజు శర్మ (32) ఢిల్లీ నివాసిగా పోలీసులు తెలిపారు. పట్టు బడిన ఎండు గంజాయి విలువ దాదాపు 12 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. విశాఖ పట్నం నుండి ఎండు గంజాయిని నగర శివారు ప్రాంతమైన చర్లపల్లికి తీసుకువచ్చి గంజాయి సేవించే ప్రియులకు హోల్‌సేల్ ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచా రణలో నిందితులు తెలిపినట్లు పేర్కొన్నారు.

పట్టుబడిన నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మల్లయ్య తెలి పారు. ఈ సంఘటనలో జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ భారత్ భూషణ్, ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ మల్లయ్య, ఎస్సైలు పురుషోత్తం రెడ్డి, ధన్‌రాజ్, శ్రావణి తదితరు లు పాల్గొన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

మళ్లీ మొదలైన రియల్ వ్యాపారం

యాచారం డిసెంబరు16,ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే రియల్ వ్యాపారులు డెవలప్‌మెంట్‌పై దృష్టి సారిస్తున్నారు.గత రెండుళ్లుగా నిలిచిపోయిన రియల్ వ్యాపారం అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆయా పట్టణాలలో గ్రామాలలో పున:ప్రారంభం కాబోతున్నాయి.ప్రజలు సామాన్యులు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏమవుతుందోనని దిగులు చెందేవారని నేడు అలాంటివి ఏమి లేకుండా రియల్ వ్యాపారులు అభివృద్ధి లక్ష్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం అంతే ఎత్తున ముందుకు సాగుతుందని పలువురు భావిస్తున్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ ఎవ్వరూ వచ్చిన అభివృద్ధి అనేది ఆగదని రియల్ వ్యాపారుల విశ్వాసం తెలిసిపోతుంది.కోట్ల రూపాయలు పెటు బడి పెట్టిన రియల్ వ్యాపారాలు ఎవ్వరూ వచ్చినా వారి వ్యావారానికి తట్టుకొని ముం దుకు సాగేందుకు సిద్ధం ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధిని ఆటంకంగా కలిగించే వారు ఉండరని విశ్వాసాన్ని ప్రజల్లో నమ్మకం ఉందని అంటున్నారు.రియల్ వ్యాపారం అనేది పూర్తిగా ఒక ప్రభుత్వంపై ఆధార పడి ఉండదని ఆగకుండా సాగిపోతుందని అంతకుమించిన వ్యాపారం ఏది లేదని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రియల్ వ్యాపారంపై ఎంతో అనుభవం ఉందని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం రియల్ వ్యాపారానికి డోకా ఉం డదని సామాన్యులు కూడా భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం ,కడ్తాల్ ,కందూకురు మండలాల సరిహద్దుల్లో ఏర్పడ బోయిన ఫార్మాసిటీ రద్దు కావడంతో ఎలాంటి నష్టం జరగదని అంతకుమించి కంపెనీ లు రాబోతున్నాయని ప్రభుత్వ సంబంధిత వ్యక్తులు దీమా వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అనేది ఎవరి చేతిలో ఉండదని ప్రకృతి వనరులను కాపాడుకుంటూ కాలు ష్యరైత కంపెనీలను ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్వాగతిస్తున్నారని మంచి భవిష్యత్తు ఉంటుందని సూచనలు వినబడు

ఈ నెల సుబ్రమణ్య స్వామి మహోత్సవ వేడుకలు : సంతోష్ యాదవ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రమణ్య స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ సంతోష్ యాదవ్,ధర్మకర్తలు తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీన సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ చైర్మన్ సి. సంతోష్‌యాదవ్, ఈఓ అరుణ కుమారిలు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వామి వారి షష్టి మహోత్సవంలో భాగంగా ఈ నెల 18న శ్రీ వల్లి దేవసేన, క్షీరాభి షేకం, చందనా పుష్పాలంకరణ, సాయంత్రం కళ్యాణం, అన్నదానం, 19వ తేదీన పల్లకి సేవా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, పద్మజా, భాస్కర్, నర్సింగ్‌రావ్, వేణుగోపాల్ చారి, ఎక్స్ అఫిసియో మెంబర్ టీ.రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి : సి. ఆర్.పి.ఎఫ్.ప్రతినిధులు

అడ్డగుట్ట తల్లుల సంఘం సమావేశంలో ఎం.వి.పౌండేషన్ ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 16 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విదా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లుల కమిటీ ప్రతినిధులు ప్రతి నెల స్కూళ్లను విజిట్ చేయాలని సి.ఆర్.పి.ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ సూచించారు. శనివారం అడ్డగుట్టలోని బాపూజీ జగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన తల్లుల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులను చైతన్యపర్చేందుకు ప్రభుత్వాలు ఎన్నో మార్పులు తెస్తున్నప్పటికి వాటిని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శోభ, రామలీలా, బాలమణి, మహేశ్వరి, పుష్పా, మమతా, ఎం.వి.ఎఫ్. ప్రతినిధులు సువర్ణ, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్ వాసులు సమస్యల పరిష్కరిస్తా

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలలోని భరత్ నగర్, కౌకూర్ తదితర ప్రాంతాలులో ఎమ్మెల్యే పర్యటించారు. భరత్ నగర్‌లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను స్థానికులు ప్రస్తావించడం జరిగింది. అపరిష్కృతంగా ఉన్న పనులను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మర్రి ప్రజలకు హామీ ఇచ్చారు. కౌకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత డోలి రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించాలి

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

విజేతకు సర్టిఫికెట్‌ను ప్రధానం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, డిపెంబరు 16 ప్రభాతవార్త : క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఖేలో ఇండియా తెలంగాణ స్టేట్ ఓపెన్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిఫ్ 2023 పోటీలలో మైలార్‌దేవ్‌పల్లికి చెందిన తరుణ్ సంక్లా రెండు బంగారు పతకాలు సాధించి విజేతగా నిలిచారు.తరుణ్ సంక్లాతో పాటు కోచ్ నిఖేష్‌రెడ్డిని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సన్మానించి అభినంధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ,పట్టుదల ఉంటే భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించేందుకు సులభతరం అవుతుందని,తన వంతు అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, తలారి చిన్న,చందు నాయక్,శ్రీను నాయక్‌పాల్గొన్నారు.

నెక్లెస్‌రోడ్‌లో ఉత్సాహంగా వాక్‌ఫర్ హెల్త్ రన్

జెండా ఊపిరన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టిటిఏ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: ప్రతిఒక్కరిని ఆరోగ్యంగా ఉంచడం ప్రభుత్వాలకు అతిపెద్ద సవాలుగా మారిన ఈరోజుల్లో తమ సంస్థ ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం లక్ష్యంగా 5కెరన్ చేపట్టామని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) ఫౌండర్, అడ్వయిజరీ చైర్మన్ పైళ్ల మల్లారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం టిటిఏ ఆధ్వర్యంలో 5కెరన్ (వాక్ ఫర్ హెల్త్‌రన్ ఆల్) నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో నిర్వహించారు. దీనికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈరన్‌లో యువత, విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అనేక వర్గాల వారు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. టిటిఏ అధ్యక్షులు వంశీరెడ్డి టిటిఏ సేవాడేస్ కోఆర్డినేటర్ సురేష్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ సేవాడేస్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ వ్యాప్తంగా నిర్వమిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా ఆయా ప్రాంతాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందన్నారు. ప్రవాసభారతీయుల సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిని పొంది ఒక్కడున్న దాతలు కూడా ముందుకొచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించగలిగితే తెలంగాణ ప్రభుత్వంతోపాటు సేవా సంస్థల కృషి అభినందనీయం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సేవాడేస్ కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కునారపు, ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి, కమ్యూనిటీ సర్వీస్ చైర్మన్ పెరుక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన జీహెచ్ఎంసీ స్థలాన్ని అధికారులు రక్షించాలి

లాలాపేట్ సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్

కబ్జాకు గరైనట్లు వివరాలను వెల్లడిస్తున్న సాయిబాబా ఆలయ అధ్యక్షుడు బాల్‌రాజ్ సేట్, పేపర్ శ్రీను

తార్నాక, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కోట్లాది రూపాయల విలువ జేసే జీహెచ్ ఎంసీ పార్కు స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు రక్షించడంలేదని పలు మార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని లాలాపేట సాయిబాబా దేవాలయ కమిటీ అద్యక్షుడు బాల్‌రాజ్ గుప్తా, పేపర్ శ్రీను, లీగల్ సలహాదారులు ఎల్ఎల్‌బి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లాలాపేట్‌లోని ఎల్ఐజీ హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయం ఉన్న స్థలం సుమారు 783 గజాల స్థలం ఉండాలని అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో ఆలయం పక్కన ఉన్న ఒక ఇంటి వారు 50 గజాల మేరకు ఆక్రమించారని ఇటీవల మరో వ్యక్తి కూడా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని వారు వాపోయారు. కోర్డు కూడా తమకు అనుకూలంగా ఇచ్చిందని స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీకి చెప్పినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము హౌజింగ్ బోర్డు ద్వార స్థలాన్ని కొనుగోలు చేశామని ఓ వ్యక్తి చెబుతున్నాడని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి

ఆప్ కార్యాలయంలో కొనసాగిన వైద్య శిబిరం

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఆప్ పలిత రాష్ట్రాలలో అన్ని వర్గాల ప్రజలు విద్య, వైద్యం, విద్యుత్, నీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సీనస్స్ హాస్పటల్స్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వైద్యశిబిరాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఢిల్లీ , పంజాబ్ రాష్ట్రాలలో కార్పోరేట్ వైద్యాన్ని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం పది లక్షలకు పెంచడం అభినందనీయమేనని, కాని మొత్తం వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఉచితంగా అందజేయాలని కోరారు. సీనస్స్ హాస్పటల్ యాజమాన్యం ఆప్ కార్యాలయంలో ఉచిత మధు మేహ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటి సభ్యులు డాక్టర్ హరిచరణ్, బుర్ర రాముగౌడ్, పుట్ట పాండురంగయ్య, ఆఫస, పరిరక్షణ్, జావీద్ షఫీఫ్, హేమజిల్లోజు, నర్సింగ్ యమునాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసీనదిలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

చార్మినార్,డిసెంబరు 16 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ మూసీనదిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం లభించిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం.. సిటీ కళాశాల సమీపంలోని మూసినదిలో శు క్రవారం ఉదయం నలభై నుంచి నలభై ఐదు సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం కొట్టుకు వచ్చింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురిలో భద్ర పరిచారు.మృతి చెందిన వ్యక్తి ముస్లిం అయి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు.మృతుడికి సంబంధించిన వారు 8712661284,8712660344 ఫోన్ నెంబర్‌ను సంప్రదించారు. హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బండ్లగూడ కార్పొరేషన్‌లో జనవరి నుంచి నీటి సమస్య రానివ్వం

జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని ఒకటో వార్డులో పర్యటిస్తున్న జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో వచ్చే జనవరి నుంచి నీటి సమస్య రాకుండా చూస్తామని జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ కోరారు. వెంటనే ప్రకాశ్‌గౌడ్ స్పందించి వెంటనే జల మండలి అధికారులకు ఫోన్ చేసి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో శనివారం జిఎం రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ చంద్రశేఖర్‌తో కలిసి ఒకటో వార్డులోని వెంకటేశ్వర కాలనీ, వీకర్ సెక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ బైరాగిగూడలో 10.లక్షల కె.ఎల్ మంచినీటి రిజర్వాయర్, గంధంగూడలో 20.లక్షల కె.ఎల్ మంచినీటి రిజర్వాయర్‌లు వచ్చే జనవరి నెలలో అందుబాటులోకి వస్తాయని, అప్పటి నుంచి ఈ ప్రాంతాలలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరైగన నీటి సరఫరా చేసేందుకు మావంతు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నామన్నారు. కార్పొరేటర్ చంద్రశేఖర్ అనేక మార్లు నీటి సమస్యపై మమ్ములను కలిశారని, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయితేనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పామన్నారు. జిఎం పర్యటన పట్ల కార్పొరేటర్ చంద్రశేఖర్ సంతోషంను వ్యక్తం చేశారు. త్వరగా మా ప్రజలెదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని జల మండలి అధికారులను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ నరేందర్, ప్రతినిధులు ఎల్లయ్య, రాములు, స్థానిక నాయకులు తలారి ప్రేమ్ కుమార్, ధన్నాడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా-శ్రీలంక దేశాల మధ్య మ్యాజిక్ శిక్షణలో ఒప్పందం

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రోహన్‌జయశేఖర, విజయ్‌కాంత్

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇండియా-శ్రీలంక దేశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహితులైన యువతకు మ్యాజిక్‌లో శిక్షణ, ప్రదర్శనల నిర్వహణ ఇచ్చేందుకు శ్రీలంక మ్యాజిక్ సర్కిల్, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీలంక మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షుడు రోహన్‌జయశేఖర, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షుడు టి.విజయ్‌కాంత్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్, శ్రీలంక దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా మెరుగుపడటానికి ఈ మ్యాజిక్ శిక్షణ కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. త్వరలో తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తామని, అత్యంత ప్రతిభ కనబరిచిన యువతకు శ్రీలంక దేశంలో కూడా శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం (టిటఎ) అధ్యక్షుడు వంశీరెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.ద్వారకానాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని నెరవేరుస్తున్నాము

కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక

నార్సింగి మున్సిపల్ 9వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక

నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని 9వవార్డు ప్రజలకు గత ఎన్నికల సమయంలో తామిచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ పేర్కొన్నారు. శనివారం తన వార్డు పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలని, నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి లోపం రాకూడదని అధికారులకు సూచించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల,మత,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పార్కులు వంటి పనులకు పెద్దపీఠ వేస్తున్నామన్నారు. నాపై ప్రజలు నమ్మకం ఉంచి ఓట్లేసి కౌన్సిలర్‌గా బాధ్యతను అప్పగించారని, ప్రజలిచ్చిన అధికారంతో ఆ ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నానని లక్ష్మీ ప్రవళిక కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిరణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలసుబ్రహ్మణ్యం గానం అమరం

చిక్కడపల్లి డిసెంబరు 16 ప్రభాతవార్త: భౌతికంగా బాలసుబ్రహ్మణ్యం లేకపయినా ఆయన గానం అమరం చిరంజీవి అని ప్రముఖ గాయకులు నివాళులు అర్పించారు. శనివారం రాత్రి ప్రముఖ సంగీతసంస్థ శ్రీ రామసాంస్కృతిక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ నిర్వహణలో త్యాగరాయగానసభలో విఖ్యాత గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తొలిపాట పాడి 57 వసంతాలు గడచిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన గాయకులు స్వర నివాళులు అర్పించారు. గాయనీ గాయకులు సురేఖ, శశికళ, రామాచారి, వినోద్‌బాబు వంటి ప్రముఖ గాయకులుతో పాటు వర్ధమాన గాయకులు సుజాత, సంధ్య, చందన, మహతి, పవన్, ఉమాపతి, డాక్టర్ భరద్వాజ, శ్రీకాంత్, నవీన్, కార్తికేయ తదితరులు మధురమైన పాటలు పాడి శ్రోతలను రసానందంలో ముంచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు రామాచారి మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేవారన్నారు. తన శిష్యబృందంలోని ప్రతిభనుచూసి ఎన్నో కార్యక్రమాలకు సహకరించారని గుర్తు చేసుకున్నారు. సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ మాట్లాడుతూ బాలుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం గాయకునిగా కాక ఉత్తమ వ్యక్తిత్వం కలవారని, తమ సంస్థ ఆయన కోసమే స్థాపించామన్నారు.

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

బోయిన్‌పల్లి చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: మహిళలకు ఉచిత ప్రయాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో తాము ఉపాధి కోల్పోతున్నామని, అందువల్ల ప్రభుత్వం స్పందించి ఆటోడ్రైవర్ల బాధలను గుర్తించి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆటో యూని యన్ అధ్యక్షుడు అలీమ్ డిమాండ్ చేశారు. శనివారం బోయిన్‌పల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్లు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రా లకు, మండల కేంద్రాల నుంచి గ్రామాలకు వెళ్ళాలంటే ప్రయాణి కులకు ఆటో రిక్షాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అయితే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల తాము ఉపాధి కోల్పోయామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయ కులు జహింగీర్, అజయ్, పాషా, అగ్బర్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాల ధారణతో ఆధ్యాత్మిక జీవనం

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 16ప్రభాతవార్త: అయ్యప్ప మాల ధారణ అంటనే ఆధ్యాత్మిక జీవనాన్ని అలవర్చుకోవడం జరుగుతుందని బొమ్మరాజు కృష్ణమూర్తి గురుస్వామి పేర్కొన్నారు.అయ్యప్ప భక్తుడిగా 36 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి శబరి యాత్రను చేపడుతున్నట్లు చెప్పారు.శ్రీశ్రీ బ్రహ్మశ్రీ వేణు మాధవ్ శర్మ గురుస్వామి నుంచి స్వీకరించిన శబరిమల యాత్ర నుచేప ట్టారు. శబరిమలై ముఖ్య తాంత్రికులు మురళీనంబూద్రి చేతుల మీదుగా కృష్ణమూర్తి గురుస్వామికి మంత్రదండం (సెంగొల్) ప్రత్యేక పూజలు చేసి అందచేశారు.రెండు సార్లు 18 అడు గుల పడుల పూజలు చేసినట్లు చెప్పారు.అనన్య సామాన్య విష యం కాదన్నారు. అయ్యప్ప స్వాములు ప్రతి యేటా మాలను ధరిస్తున్నారన్నారు.అరిషడ్వర్గాలను జయించడానికి మార్గం అన్నారు.

క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు పాల్గొని ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. ట్వెన్‌సిటీస్ క్రిస్టియన్ టీచర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీపంలోని వెస్లీ చర్చిలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. క్రైస్తవ సమాజానికి సేవా, దైవిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్ యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి సుసింద్రరావ్, రెవరెండ్ ఫాస్టర్ చిట్టిబాబు, క్రిస్టియన్ ఎంప్లాయిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్ల కూల్చివేతకు హైకోర్టు బ్రేక్

స్టే విధించడంతో బస్తీలో సంబురాలు

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీలో నివాసముంటున్న దళిత కుటుంబాల ఇళ్ళను కూల్చేందుకు అధికారులు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ బస్తీవాసులు హైకోర్టు ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇవ్వడం శుభపరిణామం అని బస్తీవాసులు అభిప్రాయపడ్డారు. బస్తీవాసులందరు మూకుమ్మడిగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం ఇళ్ళను కూల్చకుండా ద్విసభ్య ధర్మాసనం ఇళ్ళను కూల్చకుండా స్టేవిధిస్తూ ఆదేశాలు జారీ చేసినందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా హైకోర్టు స్టే విధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. 75ఏళ్ళపాటు ఈ బస్తీలో ఉంటున్న వారిని పంపించే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. బస్తీవాసుల ఇళ్ళను కూల్చే ప్రశ్నేలేదని, ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటామని, న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఎన్.ఎల్లం, ప్రధాన కార్యదర్శి ఎం.బి.కృష్ణ, ఉపాధ్యక్షుడు పి.జాన్, రాజయ్య, రాజు, నందు, నరేశ్, ఆనంద్‌రావు, వసంత్, శ్రావణ్, సాయికిరణ్, భారతి, అన్నపూర్ణ, భాగ్య, కవిత, సునీత, పూజ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును చెక్కును అందజేసిన పెద్దాల

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అన్నా నగర్‌కు చెందిన కరుణాకర్‌కు మెరుగైన వైద్య ం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మాజీ మంత్రి హరిశ్‌రావ్ ఉత్తర్వుల మేరకు మంజూరైన 35 వేల చెకు 8ను శనివారం తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నర్సింహ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయిశృతి సంగీత అకాడమి ఆధ్వర్యంలో సంగీత సభ

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: సంగీతరంగంలో శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను 23న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి అతిథులుగా దూరదర్శన్ సీనియర్ యాంకర్ విజయదుర్గ, కర్ణాటక సంగీత గురువు ప్రఖ్యాజయశ్రీ, ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర, ఐసీఈయు ప్రధాన కార్యదర్శి జి.తిరుపతయ్య పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకాడమిలో శిక్షణ పొందిన వారు సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తారు.

భార్యతో గొడవ.. ఇంటి నుంచి వెళ్లిపోయిన భర్త

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : భార్యతో గొడవపడి భర్త ఇంటినుంచి వెళ్ళిపోయిన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఎస్

సీసీలను శాలువాలతో సన్మానిస్తున్న అడిషనల్ డీఆర్‌డీవో నర్సములు

ప్రగతి నివేదికలో బట్వారం మహిళా సమైఖ్య మొదటి స్థానం

బంట్వారం,డిసెంబర్ 16 (ప్రభాతవార్త): బంట్వారం మహిళా సమైఖ్య తన ప్రగతి నివేదికలో జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించిందని ఏపీఎం దేవయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి అన్ని సమైఖ్యలలో తమ సంఘానికి గుర్తింపు రావడం ఎంతో గర్వకారణం అన్నారు మా యొక్క సమైఖ్యలో ప్రతి సిసి చేసిన కృషికి గాన ం 103% ప్రగతిని సాధించిందని ఆయన అన్నారు. సమైఖ్యలో మొత్తం 495 సంఘాలు ఉండగా, అందులో 540 మంది సభ్యులు కొనసాగు తున్నారు. అధికారులు మాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేశామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంకు గాన ం బ్యాంకు లింకేజీ లక్ష్యం 258 సంఘాలు ఉండగా 11.89 కోట్ల చేయాల్సి ఉండగా, 146 సంఘాలు 1220.10 కోట్లకు లక్ష్యం చేరుకున్నామన్నారు. అదే విదంగా, స్త్రీనిధి బ్యాంకు రుణాలు 204 కోట్ల గాన ం 1.23 కోట్ల ం సాధించామన్నారు. మిగతా 40 శాతం వచ్చె మార్చ్ లోగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఇలా తమ సంఘం 18 విభాగాలలో టాప్ లో ఉన్నట్టు ఆయన చెప్పారు. తమ సిబ్బంది, సీసీలు నర్సింలు ప్రకాష్ గౌడ్ అరుణ్ కుమార్ అనసూయ లక్ష్మయ్యలు చేసిన కృషితో తమ సంఘం ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. పని తనం చూసిన జిల్లా అధికారులు తమ సిబ్బందిని సన్మానిచడం తమకెంతో గర్వకాణంగా ఉందన్నారు.

రాజకీయాల్లో ఉంటూ.. ప్రజాసేవకై ముందుకు సాగుతా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్

కోట్‌పల్లి,డిసెంబరు 16, ప్రభాతవార్త; రాజకీయాల్లో ఉంటూ.. ప్రజల సేవకై ముందుకు సాగుతానని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్, మోత్కుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మా ట్లాడుతూ. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రజల కోసం నిరంతరం పని చేస్తామన్నారు. కార్యకర్తలు ఆదైర్యపడోద్దని మీకోసం నేను నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తామని వారు పేర్కొన్నారు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, మోత్కుపల్లి సర్పంచు పి, పాండురంగారెడ్డి, మాజీ సర్పంచు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు క్రిష్ణరెడ్డి, అంజిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్, నర్సిములు పాల్గొన్నారు,

మైనార్టీ అధ్యక్షులు హజీమస్తాన్‌కు పరామర్శ

రాంపూర్‌లో గ్రామానికి చెందిన మండల మైనార్టీ అధ్యక్షులు హజీమస్తాన్‌కు ఇటీవల కాలంలో యాక్సిడెంట్ అయింది. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ శనివారం ఆయన నివాసంలో అయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల ను అడగి తెలుసుకున్నారు. అయన వెంట ఎంపీపీ శ్రీనివా స్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బొపునారంలో రెండవ రోజు హోమం

కొనసాగుతున్న హోమం దృశ్యం

బంట్వారం,డిసెంబర్ 16 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని బొపునారం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రారంభం సందర్భంగా రెండవ రోజు శనివారం దేవుళ్ళ స్నానాలు, హోమం శాదివాసం తదితర కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం దేవుళ్లకు ప్రత్యేక స్నానాలు చేయించి, మధ్యాహ్నం వేద పండితులు ధూప దీపాలతో హోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదల ం అందించారు. రాత్రిలో భక్తులు ప్రత్యేక భజనల ం కొనసాగించారు. ఇదే సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇంటి నిర్మాణం పనులు నిలిపివేయాలి

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామ పంచాయితీ ముందు పెద్ద గేటు వద్ద చేస్తున్న ఇంటి నిర్మాణం పనులను నిలిపి వేయాలని గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శికి శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయితీ పరిధిలో గల భూమిలో ఇంటి నిర్మాణం చేస్తున్న ట్లు వారు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో చెన్నయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

తెలంగాణ టిడిపి అధ్యక్షురాలుగా సువాసిని నియమించాలి

తెలుగు యువత నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు పరమేష్

తలకొండపల్లి డిసెంబరు16,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షురాలుగా నందమూరి సుహాసిని నియమించాలని తెలుగు యువత నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు పరమేష్ అన్నారు. హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో పరమేష్ సువాసిని కలిసి పుష్పగుచ్చం అందించారు. తఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని వారందరిని ఏకదా టిపైకి తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. నందమూరి వంశానికి చెందిన సుహాసిని పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారని తెలంగాణ తెలుగు దేశం పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు ఆమె పట్టుదలతో కృషి చేస్తారని ఆయన అన్నారు. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయకుడు చొరవ తీసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్రానికి సువాసిని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించి మేలు చేయాలని ఆయన తెలియజేశారు.

నందమూరి సువాసిని కలిసిన తెలుగు యువత నాయకులు పరమేష్

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ జేఏసి నాయకులు

యాచారం డిసెంబరు16,ప్రభాతవార్త : యాచారం మండలంలోని ఆటో కార్మికుల సమస్యల పరిష్కరం కోసం జేఏసి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జేఏసి కన్వీనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ...ఆటో కార్మికులకు ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టడం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయని వారిని ఆదుకునే కొరకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుబంధు తరహాలో ఆటో బంధు ఏర్పాటు చేయాలని ప్రతి ఆటో డ్రైవర్‌కు ఉచితంగా ఇన్సూరెన్స్ ఫిట్‌నెస్ పర్మిట్ల అందజేయాలని కోరారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్‌కు బీమా సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని ఆటో డ్రైవర్ కుటుంబాలకు ప్రతినెల 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమ కోసం ఆటో సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలని దాని ద్వారా నూతనంగా ఆటో కొనుగోలుకు 25పైసలు లెక్కన వడ్డీతో ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆటో కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులపై ఆర్టిఏ ట్రాఫిక్ పోలిసుల వేధింపులను వెంటనే ఆపివేయాలని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో దాదాపు 5వేల కుటుంబాలు ఈ యొక్క ఆటోలపై ఆధారపడి ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని వారి జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవద్దని వారు కోరారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఆటో కార్మికులకు అన్ని రాజకీయ పార్టీలు అన్ని సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు. త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం ఆర్డివో, కలెక్టర్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని తెలిపారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజాభవన్ గేట్లను తాకే విధంగా ఉద్యమ కార్యచరణను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జేఏసి చైర్మన్ వేణుగోపాల్ రావు, యూనియన్ అధ్యక్షుడు సత్యం అనిల్, సద్గుణ చారి, రవి కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న అయ్యప్ప స్వాములు

మాల ధారణం..నియమాల తోరణం

మాల ధారణ చేయడం శుభ పరిణామం : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ డిసెంబరు16,ప్రభాతవార్త : కఠిన నియమాలతో మాల ధారణ చేయడం శుభ పరిణామం అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామంలో తుమ్మల నరసింహులు యాదవ్ చేయించిన పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయనను అయ్యప్ప స్వాములు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి రోజుల్లో యువకులు 40రోజుల పాటు కఠినమైన నియమాలను పాటిస్తూ అయ్యప్ప మాలధారణ చేయడం గర్వకారణం అన్నారు. ఆధ్యాత్మికతను పుట్టినిల్లు అయిన మన దేశంలో యువత చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుండటం శుభ పరిణామం అన్నారు. పెద్దలంతా నిత్యం దేవాలయాలకు వెళ్తే తమ పిల్లలను సైతం వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. పెద్దలను చూసి చిన్నారులు నేర్చుకుంటారని పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు కఠినమైన కటిక నేలపై పవళిస్తూ ఉదయం సాయంత్రం చన్నీటి స్నానాలు చేస్తూ ఖచ్చితమైన నియమాలను పాటిస్తూ పూజలు చేయడం గర్వించదగ్గదన్నారు. మహిమాన్విత అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికి మంచి జరగాలని ఆయన అయ్యప్పని వేడుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు, భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏవిఆర్ శాస్త్రి

యాచారం డిసెంబరు16,ప్రభాతవార్త : విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవిఆర్ శాస్త్రి అన్నారు. శనివారం జడ్పిహెచ్ఎస్ నందివనపర్తి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలే ప్రభుత్వ పాఠశాలలో విద్యసభ్యసిస్తారన్నారు. వారి విద్యకు ప్రభుత్వం చాలా ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్‌కు దీటుగా తయారవుతున్నాయన్నారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోయే రెండు నెలల కాలం చాలా ముఖ్యమైందని వారి అభ్యసనకు తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాల సాధన కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్‌పర్సన్ వాసవి వెంకటేష్, ఉపాధ్యాయులు రమావత్ కిషన్, వెంకట్ రెడ్డి, బోజయ్య, మల్లీశ్వరీ, శ్రీ లత, పద్మలత ,సుధారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయులు అరెస్టు

ఆదిభట్ల డిసెంబరు16,ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న కొంతమందిని అరెస్టు చేశారు. శుక్రవారం సాయంత్రం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఫ్యాబ్ సిటి జన్నాయిగూడ సమీపంలో ఉన్న కాలీ స్థలంలో 6మంది గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న పేకాట రాయులని ఆదిభట్ల పోలీసులు అరెస్టు చేశారు. వీరందరూ రావిరాల గ్రామానికి చెందిన వారు. వివరాలు సేకరించగా వీరు గడ్డం జంగయ్య గూడే సంజీవ రావు, నక్క లింగం ,గడ్డం బాలేష్ పాశం, లింగం, నరేందర్‌గా తెలిపా రు. పేకాట స్థావరం నుంచి నగదు 83వేల 6వందల రూపాయలను నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆదిభట్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినారు.

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తలకొండపల్లి డిసెంబరు16,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఈనెల 23వ తేది నుండి ప్రారం భమయ్యే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలను పురస్కరిం చుకొని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ,గ్రామపెద్దల ఆధ్వర్యంలో స్వామివారి కార్యక్రమాల కార్యచరణ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామ్‌సుందర్ రెడ్డి, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అంగరంగ వైభవంగా గీతాపారాయణం

శంకర్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో శనివారం గీతాపారాయణం నిర్వహించారు. హనుమాన్ చాలీసా, అఖండ పారాయణం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక తన్మయత్వంలో చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి మిరియాల శ్రీనివాస్‌చే అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు దండు మోహన్, శేఖర్, ఎస్‌పి లింగం మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా శంకర్‌పల్లిలో అయ్యప్ప దేవాలయం నిర్మాణం జరిగిందని అన్నారు. భక్తులు అందించిన కోటి రూపాయల విరాళంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని తెలిపారు. మండల దీక్షలకు అనుగుణంగా ప్రతి రోజు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సివిల్ స్వాములు కూడా వందల సంఖ్యలో వచ్చి ప్రతి రోజు దర్శనం చేసుకుంటారని తెలిపారు. మణికంఠుని దర్శనం పూర్వ జన్మ శుకృతమని, అయ్యప్ప దేవాయలయ వీక్షణం సకల పాపాల హరణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజుగం రాజేశ్వర్, చంద్రకుమార్, వేణుగోపాల్, సురేష్, పూర్ణ చంద్రరావు, అయ్యప్ప భక్తులు విశేషంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శంకర్‌పల్లిలోని అయ్యప్ప దేవాలయ పదునెట్టాంబడి దృశ్యం

పడిపూజలో తుమ్మల నరసింహులు యాదవ్ దంపతులను సన్మానిస్తున్న గురుస్వామి గిరీష్ నాయర్

అంతిరెడ్డి గూడెంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

నందిగామ డిసెంబరు16,ప్రభాతవార్త : నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో తుమ్మల నరసింహులు యాదవ్ చేయించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. తాను మాల ధరించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా చేసిన పడిపూజను గురుస్వామి గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో శబరి గిరిశుడి మహిమాన్విత భక్తిగీతాలతో మార్మోగింది. ఈ పూజ కార్యక్రమంలో వందలాది మంది చుట్టు పక్కల గ్రామాల అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తి సాగరంలో మునిగితేలారు. ఈ సందర్భంగా తుమ్మల నరసింహులు యాదవ్ దంపతులు స్వాములుకు, బంధుమిత్రులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పారిశ్రామికవేత్త జండ గూడం గోవర్ధన్ గౌడ్, ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమారస్వామి గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరిసింహులు, నందిగామ మండల కాంగ్రెస్ నాయకులు జిల్లెల బాల్ రెడ్డి, గురుస్వాములు బి. లక్ష్మయ్య యాదవ్, మాదారం నరసింహులు గౌడ్, సుదర్శన్ గౌడ్, హరీజీవన్, మేక్కొండ కుమార్ గౌడ్, కృష్ణ, నాగరాజు, అంజి యాదవ్, తుమ్మల జగన్, తుమ్మల నర్సింగ్, గడ్డల శ్రీశైలం, అడ్వకేట్ ఆంజనేయులు, గడ్డల యాదగిరి ,రామస్వామి గౌడ్, వెంకటేష్, యాదయ్య గౌడ్, రామ్ రెడ్డి, శమని నర్సింలు, జిల్లెల సుదర్శన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం నందిగామ ఎంపిటిసి కొమ్ముమ్మ కృష్ణ దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ప్రభు కొమ్ముమ్మ కృష్ణ పద్మ దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాల శాలువాలు వేసి సన్మానించారు.

అన్నదానం మహాదానం

అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

కొత్తూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : అన్నదానం మహాదానం అని, అన్నదానం చేయడం గొప్ప కార్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలికలోని శ్రీశివమారుతి మందిరంలో శ్రీఅయ్యప్ప సేవాస మితి ఆధ్వర్యంలో నిర్వహిసు ్తన్న 41రోజుల నిత్య అన్నదాన కార్యక్రమంలో శనివా రం మాజీ ఉపసర్పంచ్ తాండ్ర శ్రీనివాస్‌రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొన్నారు. దాసరి శ్రీను గురుస్వామి, చిన్నారెడ్డి స్వామి, కనకరెడ్డిస్వామి, కళ్యాణ్‌స్వామి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చింతకింది రాజేందర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, కృష ్ణయాదవ్, గురుకుంట గణేష్‌గౌడ్, కమ్మరి యాదగిరిచారి, వడ్ల బాలరాజ్‌చారి, వెంకటేష్‌స్వామి, మేకల రాఘవేందర్‌యాదవ్, సిట్టింగ్ నర్సింహ్మాస్వామి, శ్రీశైలంగౌడ్‌స్వామి, వినాయక స్టీల్ శ్రీధర్‌స్వామి, నాగభూషణంస్వామి, సురేష్‌స్వామి, అయ్యప్ప భక్తులు తదితరులు ఉన్నారు.

ఉచిత పశువైద్యశిబిరం విజయవంతం

వైద్య శిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

కొత్తూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : కొత్తూర్ మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో గల గోపాలమిత్ర కేంద్రంలో మహబూబ్‌నగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం(ఫర్టిలిటీ క్యాంపు) నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ వడ్డే తులసమ్మబాలయ్య ముఖ్యఅతిథిగా, ఎంపీటీసీ డాక్యా, వాళ్యనాయక్ హాజరయ్యారు. ఈశిబిరంలో కొత్తూర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ స్పూర్తి పాల్గొని పశుఆరోగ్య, గర్భకోశ వ్యాధులు గల పశువులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడంతో పాటు పశువులు గల రైతులకు నట్టల నివారణ మందులను అందజేశారు. పశుసంవర్ధకశాఖ సిబ్బంది జి. కృష ్ణ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఏ. చంద్రయ్య, గోపాల మిత్రులు కె. బుచ్చిలింగం, వి. రాజ్‌కుమార్, డి. రమేష్, ఎస్. రవి ఉన్నారు.

చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

గోల్డ్ మెడల్ సాధించిన బి.ప్రవీణ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

శంకర్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నగరంలో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన గ్రా మానికి చెందిన బి ప్రవీణ్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొడువు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల్లో ఆసక్తి చూపాలని అన్నారు. క్రీడలతో స్నేహ భావాలు పెంపొందించడంతో పాటు శరీర ధారుఢ్యానికి పాటుపడడం జరుగుతుందని అన్నారు. చెడు వ్యవసనాలకు దూరంగా ఉంటూ మంచి నడవడికతో ముందుకు సాగాలని సూచించారు. వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్16, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలలో ఎదురైన ఓటమితో కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడ అధైర్యపడకూడదని, ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్, కల్వకుర్తి నియోజకవర్గ సీనియర్ నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. క్యాడర్‌కు ఎల్లవేళలా వెన్నంటి ఉంటూ పార్టీలో జవసత్వాలు నింపుతామని గోలి సూచించారు. శనివారం ఆమనగల్లు మండల కేంద్రానికి విచ్చేసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గణనీయమైన ప్రగతి సాధించిందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ సమర్థవంతమైన పాత్ర పోషించి ప్రజల మన్ననలను పొందడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తం చేశాడన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రాజకీయరంగంలో గెలుపోటములు సహజమేనని, ప్రజాతీర్పును గౌరవిస్తూ ప్రతిపక్షంలో బీఆర్ఎస్ పాత్రను సమర్థవంతంగా పోషించేలా క్యాడర్ నడుచుకోవాలన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని, 6గ్యారంటీల స్కీంలు వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చంద్రశేఖర్‌రెడ్డి, సయ్యద్ ఖలీల్, చలిచీమల సతీష్, గుత్తి బాలస్వామి, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్ ఉన్నారు.

వైభవంగా హనుమాన్ పడిపూజ

పడిపూజలో జ్ఞాపికను అందుకుంటున్న పత్యనాయక్

ఆమనగల్లు, డిసెంబర్16, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల పరిధిలోని ఎర్రబిక్యతండాలో నేనావత్ హనుమంతు నివాసంలో హనుమాన్ పడిపూజ కన్నుల పండువ, వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజలో భక్తులు ఆలపించిన భక్తి, భజన గీతాలతో ఆప్రాంతం మారుమ్రోగిపోయింది. ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ నేనావత్ పత్యనాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. నిర్వహకులు పత్యనాయక్‌కు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నంగ్రీయ, చందునాయక్, గణేశ్‌నాయక్, రమేశ్, కిషన్, బోజ్య, వెంకటేశ్, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల డిసెంబరు16,ప

రోగులను వివరాలు అడుగుతున్న వైద్యబృందం

చందన్‌వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ కార్యక్రమం కింద వచ్చిన డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీధర్‌రావు బృందం షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. చందన్‌వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందుతున్నాయని ఎల్లవేళలా వైద్యులు వైద్య సిబ్బంది అన్నారు. ప్రభుత్వ పథకాలను పేద రోగులకు చేరేటట్టుగా సహకరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించి ప్రభుత్వ పథకాలను అందరికి అందేలా పనిచేయాలన్నారు. మాచన్‌పల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు కాన్పు సమయంలో జాగ్రత్తలకు బాలింతలకు, పసిపిల్లలకు సేవలు ఏ విధంగా అందుతున్నాయో స్థానిక ఏఎన్ఎం ఆశావర్కర్లను రోగి యొక్క ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కి వెళ్లి అక్కడ విద్యార్థులకు ఏ విధంగా ఆరోగ్య సేవలు అందుతున్నాయో ప్రధానోపాధ్యాయుడిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముగింపు సమావేశంలో సిబ్బంది పనితీరుతో సంతోషం వ్యక్తం చేశారు.

ఏయూలో ఐసిఎసిఐఐ సదస్సుపై వర్క్‌షాపు

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, స్ప్రింజర్‌ల సంయుక్త ఆధ్వర్యం లో అంతర్జాతీయ సదస్సు ఐసిఎసిఐఐ-2023లో భాగంగా విద్యార్థులకు రెండు రోజుల పాటు ప్రికాన్ఫరెన్స్ వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై సీనియర్ డవలపర్ భరద్వాజ్, వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ యు.ఎస్. ఎన్.రాజు బిగ్ ఇమేజ్ డేటా ప్రాసెసింగ్ యూసింగ్ డీప్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించగా ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌పై శివం శివాం, సార్ట్ బ్రిడ్జ్‌క్లౌడ్ సర్వీ సెస్‌పై డాటా సైంటిస్ట్ పవన్, హానీవెల్ సైబర్ సెక్యూరిటీపై ఇన్‌ఫర్‌మేషన్ సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ భూసారప్పలు రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విషయాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందిం చడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని, విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని డీన్ ప్రొఫెసర్ జి.విష్ణుమూర్తి సూచించారు. ఈవర్క్ షాపులో దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డీన్ విజయ్‌కుమార్, కన్వీనర్ ఎం.శ్రీదేవి, కోకన్వీనర్ జి.బాలక్రిష్ణ, సమన్వయకర్తలు బివివి.శివప్ర సాద్, బాలా జీ, ప్రభాకర్‌రాజు, నేమలి బి.ఉజ్వల, టి.శ్యాంప్రసాద్, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయం

చేవెళ్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త : చేవెళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోవింద స్వామి పెంజర్ల వెంకట్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచరణాలతో పూజారులు శ్రీకాంత్, శ్రీపాద్‌ల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం స్వామివారు గరుడ సేవాలో భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందా నామస్మరణతో దేవాలయం ప్రాంగణం మార్మోగింది. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పూజారులు, భక్తులకు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్

మట్టి రోడ్డు వేయిస్తున్న సర్పంచ్

షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని పెద్దవేడు సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం గ్రామం నుండి రైతుల పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు కలగకుండా సొంత ఖర్చులతో మట్టి రోడ్డును వేయిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామ సంక్షేమా భివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చక్కటి సుదర్శన్‌రెడ్డి, గ్రామస్థులు రమేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, కృష్ణ, యాదయ్య ఉన్నారు.

ఘణాపూర్‌కు బస్సు నడపాలని కాంగ్రెస్ వినతి

చెంగిచర్ల డిఎంకు వినతిపత్రం అందజేస్తున్న మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రూప్‌సింగ్, సురేశ్

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు చెంగిచర్ల డిపో మేనేజర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఘణాపూర్, లింగాపూర్, ఫకీర్‌టెక్యా గ్రామాల నుంచి నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు వివిధ పనుల మీద ఉప్పల్, సికింద్రాబాద్‌లకు వెళ్తుంటారని పేర్కొన్నారు. గతంలో గ్రామానికి బస్సు వచ్చేదని అధికారులు రద్దు చేసి తిరిగి పునరుద్ధరించలేదని చెంగిచెర్ల డిపో నుంచి బస్సులు నడపాలని వారు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మేడ్చల్ నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్‌లు ఉన్నారు.

ఎంపి బిబి పాటిల్ సోదరుడి మృతి

జహీరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త: జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ బిబి పాటిల్ సోదరులు విఠల్‌రావు పాటిల్ బస్వంత్‌రావు పాటిల్ శనివారం సాయంత్రం కానరాని లోకాలకు చేరిపోయినట్లు పార్టీ బిఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నారు. విఠల్‌రావు పాటిల్ అంతక్రియలు ఆదివారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా మద్దూనూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్యాసింజర్ ఆటో కార్మికులను ఆదుకోవాలి

కందుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త: మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయానం అమలు చేయడం వలన ఆటో కార్మికుల అదాయం తగ్గిందని ఉపాది అవకాశాలు కోల్పోతున్నామని నిరసిస్తు ఆటో కార్మికులు శనివారం కందుకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపైన దర్నా నిర్వహించి కందుకూరు అర్డీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికసంఘం నాయకులు ఉదయ్‌ముదిరాజ్, అశోక్, మహేందర్ అద్వర్యంలో సాగిన ఈ దర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ఉపాది అవకాశాలు లేక సంవత్సరాల తరబడి ప్యాసింజర్ ఆటోలను నడుపుకుంటు ప్రజలకు రవాణా సేవలు అందిస్తు ఉపాది పోందడం జరుగుతుందన్నారు. అప్పులుచేసి ఆటోలు తెచ్చి వాటిని నడుపుకుంటు కుటుంబాలను పోషించుకుంటు నెలనెల అప్పులను చెల్లిస్తు కాలం వెల్లదీస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మహలక్ష్మి పథకాన్ని అమలు చేయడం ద్వారా మహిళలందరు ప్రైవేటు ప్యాసింజర్ వాహనాలలో ప్రయానం చేయడం లేదని ప్రభుత్వ అర్టీసి బస్సులనే చూస్తున్నారని దానివలన తమకు తీరని నష్ట వాటిల్లుతుందన్నారు. అప్పులు తీర్చలేని పరిస్తితులు ఏర్పడ్డాయని కుటుంబ పోషన భారమైందని వాపోయారు. ఈ విషయంలో ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని గుర్తింపు ప్యాసింజర్ వాహనాలు ఉండి లైసెన్స్‌లు ఉన్నవారికి ఉపాది బద్రత కల్పించాలని ప్రతి కార్మికునికి పడిపోయిన అదాయాన్ని గుర్తించి నెలనెల 10 వేల రూపాయలు అందించాలని ప్రతి కార్మికునికి 5 లక్షల భీమా

మహలక్ష్మి పథకం అమలుతో ఆటోకార్మికుల ఆదాయం తగ్గిపోయిందని తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తు కందుకూరు కేంద్రంలో కార్మికులు అందోళన

సౌకర్యం వర్తింపచేచాలని ప్రవేటు వాహనాలను నడుపుకుంటు జీవనం సాగిస్తున్న కార్మికులందరికి ఉపాది కోసం నిరీక్షించేవారికి బ్యాంకు రుణాలు కల్పించాలని డిమాండ్‌చేస్తు కందుకూరు అర్డీఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిదులు కార్మికులు పాండు, వెంకటేష్, యాదయ్య, అశోక్, శ్రీకాంత్, శంకర్, హైమద్, సిఐటియు నాయకులు బాల్‌రాజ్, అప్సర్, శేఖర్, రవీందర్, బాబు, రాజకుమార్, రాజు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకలు, బహుమతులు పంపిణీ

మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామ పరిధిలోని శాంతి నిలయం అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల్లో అనాధలు దైవ పుత్రులు

మొయినాబాద్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: అనాధ పిల్లలు దైవ పుత్రులని ఎవరు లేని పిల్లలకు ఆ దైవమే అన్ని విధాల ఆదుకుంటుందని కొల్లూరు మెథడిస్ట్ ఛార్జ్ పాస్టర్ రెవరెండ్ ఎం నెల్సన్ అన్నారు. శనివారం సాయంత్రం మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామ పరిధిలోని శాంతి నిలయం అనాధాశ్రమంలో మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లాలోని కొల్లూరు మెథడిస్ట్ చర్చ్ తరఫున ఆశ్రమంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అనాధ పిల్లలకు బట్టలు, చెప్పులు, ఇతర కావాల్సిన వస్తువులను బహుమానంగా అందజేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఎం నెల్సన్ మాట్లాడుతూ క్రీస్తు చెప్పిన మాటల ప్రకారం రెండు పూటల భోజనం మనకు ఉంటే ఒక పూట లేని వారికి దానం చేయాలని, రెండు జతల వస్త్రాలు మన వద్ద ఉంటే అందులో నుంచి ఒకటి సహాయం చేయాలని క్రీస్తు వాక్యం సెలవిస్తుందని అన్నారు. బైబిల్ అనుసారంగానే ప్రతి ఏటా క్రిస్మస్ పండుగ ముందు కచ్చితంగా ఏదైనా ఒక అనాధాశ్రమాలను ఎంచుకుని ఈ విధంగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఎం నెల్సన్, కార్యదర్శి రాహుల్ బోడా, పి.జగదీశ్, లే లీడర్ వై.లాజర్, ప్రోపర్టీ చైర్మన్ డి.రాజు, ఎంఎంఎఫ్ ప్రెసిడెంట్ బి.సురేష్, కమిటటీ సభ్యుడు బి.లక్ష్మణ్, ఎంవైఎఫ్ ప్రెసిడెంట్ బి.మహేష్, ప్రోగ్రామ్ చైర్మన్ వై.యాదగిరి, బి.రాజు, వై.రాజు, ప్రశాంత్, మహేష్, ఆనంద్, పవన్, జాన్, బాబులు, ప్రభుచరణ్, రవి సామ్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

నర్సరీలో నిర్వహణ పనులు పూర్తిచేయాలి: చైర్‌పర్సన్

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: పట్టణంలో పచ్చధనం పెంపొదించేందుకు నర్సరీలలో పెంచుతున్న మొక్కలను నాటుతామని నిర్వహణ పనులు సక్రమంగా చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని హరితహారం నర్సరీని ఆమె స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం సందర్శించారు. నర్సరీలలో మొక్కలకు నీటిని అందించాలని, ఎరువు వేసి తగిన విధంగా పెరిగేలా చూడాలని సిబ్బందికి ఆమె సూచించారు. నర్సరీలో వివిధ రకాల పండ్ల, పూల మొక్కలను ఆమె చూసినామె ఎప్పటికప్పుడు పెరిగిన కలుపు మొక్కలను తొలగించాలని తెలిపారు. పట్టణ ప్రకృతి వనాలు, నర్సరీల్లో ఏలాంటి జాప్యం లేకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ మారుతీ, పర్యవేక్షకుడు శంభుప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుర్తి గౌడసంఘం

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుర్తి గౌడసంఘం సభ్యులు

కడ్తాల్,డిసెంబరు 16 ప్రభాతవార్త : ఆమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన వల్లబుదాస్ బాలయ్యగౌడ్ శుక్రవారం 12.30.ని.లకు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి గౌడ సంఘం అధ్యక్షులు చుక్క అల్లాజీగౌడ్, వార్త జర్నల్ మేనేజర్ వి. రామ్‌గౌడ్, సాక్షి మల్లేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు దుసకంటి యాదయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్, గంగరవిగౌడ్, కిందికంటి యాదయ్యగౌడ్, సుధాకర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు వల్లబుదాస్ బొందయ్యగౌడ్, అంజయ్య, వెంకటయ్యగౌడ్, నారయ్యగౌడ్, వీరేష్‌గౌడ్, కొండల్‌గౌడ్, శేఖర్‌గౌడ్, డిబ్బి బాలయ్యగౌడ్, కొప్పుల చంద్‌గౌడ్, కొండల్‌గౌడ్, శ్రీనుగౌడ్, అంజయ్యగౌడ్, కర్నాట కృష్ణగౌడ్, రామచంద్రిగౌడ్, తిరుపతిగౌడ్, బాలస్వామిగౌడ్, జంటిగౌడ్ పలువురు గౌడ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో తమకు తీరని అన్యాయం జరుగుతుందని ఆటో కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆటో క్రెడిట్ కో-అపరేటివ్ సొసైటీ అధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ మైదానం నుంచి బయలు దేరిన నిరసన ర్యాలీ మెదక్ రోడ్డు మీదుగా పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. పాత బస్టాండు సమీపంలో రోడ్డుపై కొద్ది సేపు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తాము జీవనోపాధిని కోల్పోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో జీవనోపాధి లేక ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణమైన రద్దు చేయాలని లేదంటే కార్మికులకు జీవనభృతి చెల్లించాలని కారి ్మకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిద్దిపేటలో ఎంతో మంది నిరుపేదలు ఆటోలు నడిపించుకుంటూ జీవనోపాధిని పొందుతున్నారని తెలిపారు. ఎంతో మంది నిరుపేదలు ఫైనాన్స్‌లలో అప్పులు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోల కిరాయిలు పూర్తిగా తగ్గిపోవడంతో కుటుంబాలను పోషించుకోవడంతో పాటు తెచ్చిన ఫైనాన్స్ అప్పులు తీర్చే మార్గం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికులను అదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఫార్మాసిటీ పరిశ్రమను రద్దు చేయవద్దు

-లక్షల మందికి ఉపాధి దొరుకుతుంది .. ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త): గత కెసిఆర్ ప్రభుత్వం భారతదేశంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అతిపెద్ద ఫార్మాసిటీని రంగారెడ్డి జిల్లా పరిధిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అలాంటి ఫార్మాసిటీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రద్దు చేయవద్దని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఫార్మాసిటీ పనులు కూడా జరుగుతున్నాయని, పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం చేపట్టిన పనులన్నీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రద్దు నిర్ణయంతో నిలిచిపోయాయన్నారు. ఈ నిర్ణయంతో మెడిసిన్, బిఫార్మసీ విద్యార్థులలో గందరగోళం ఏర్పడిందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం అన్ని రకాల అనుమతులను తీసుకొని కేంద్ర పరంగా కూడా అన్ని రకాలుగా అనుమతులు లభించాయన్నారు. దాదాపు ఫార్మాసిటీలో 350 కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 5 లక్షల మందికి పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, దేవి రవీందర్, నవాజ్‌మీరా, చంద్రమోహన్‌రెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, నూనె కుమార్, బాలుయాదవ్, కృష్ణారెడ్డి, రామచంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

ములుగు, డిసెంబర్ 16 (ప్రభాతవార్త): గ్రామాల్లో ఉండే సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ పేర్కొన్నారు. శనివారం ములుగు మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పెద్దబాల్ లావణ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ హాజరయ్యారు. సమావేశంలో ఎజెండా సమర్పించడానికి ముందు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మండల కో-ఆప్షన్ సభ్యుడు ఖాజాపాషా ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారి వారి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా రోజాశర్మ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరు గ్రామాల అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి జయమ్మ, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీ నాచగిరి క్షేత్రంలో ధనుర్మాసోత్సవాలు

వర్గల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త): వర్గల్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారి వైకుంఠద్వార దర్శనం ఉదయం 5.30 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. అలాగే 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం అధ్యయనోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 1వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు శ్రీ గోదా కళ్యాణము ఉంటుందన్నారు. ఈ ధనుర్మాసోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నాం

-యుటిఎఫ్ మండల మహాసభలో నాయకులు

కంది, డిసెంబరు 16, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సంక్షేమానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో శనివారం ప్రకటించిన హామీలను టిఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తోందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, కోశాధికారి శ్రీనివాసరావులు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కందిలోని ప్రాథమిక పాఠశాలలో మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు, శ్రీనివాసరావులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామన, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను ఇస్తామని, పిఆర్సి ఆరు నెలల్లో అమలు చేస్తామని శాసన సభలో ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని, వెంటనే ఆ దిశగా ఆచారణలో ఉండేలా చూడాలని సూచించారు.

మండల నూతన కార్యవర్గం...

మండల కేంద్రంలో నిర్వహించిన మహాసభలో యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా యం జగన్మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ సింహాచలం, ఉపాధ్యక్షులుగా సంగయ్య, జోత్స్నా రెడ్డి, కోశాధికారిగా మేరీ హెలెన్, కార్యదర్శులుగా రాములు సంజీవులు, సరళ విఠల్, జైబున్నీసాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చందర్ రాథోడ్, జిల్లా కార్యదర్శి కృష్ణంరాజు తదితర్లు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా విజయ్ దివాస్

మనూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లిలో ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ వారి యూత్ ట్రైనింగ్ సంఎటర్ (ఆర్మీలో చేరాలనే యువతకు ఉచిత శిక్షణ కేంద్రం)లో శనివారం విజయన దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవిష్య భారత్ సభ్యులు మాట్లాడుతూ 1971 నాటి యుద్ధంలో అమరులను స్మరిస్తూ విజయ్ దివాస్ ప్రాముఖ్యతను వివరిస్తూ 1971వ సంవత్సరంలో భారత దేశం పాకిస్తాన్‌పై సాధించిన విజయానికి గుర్తుగా డిసెంబరు 16న విజయ్ దివాస్‌గా జరుపుకుంటూ వస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు బట్టలను అందించారు.

ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పాసింగ్‌అవుట్ పరేడ్‌లో పాల్గొన్న ఏయూ ఎన్‌సీసీ యూనిట్ సభ్యులు

ఎఎఫ్‌ఎ పరేడ్‌లో ఏయూ ఎన్‌సీసీ క్యాడెట్లు

ఘటకేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: దుండిగల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఏయూ ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు. ఘటకేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్‌సిసి యూనిట్ క్యాడెట్లు 212వ ఆఫీసర్ ్స కోర్స్ కోసం కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (సిజిపి) పాసింగ్ అవుట్ పరేడ్‌ను సందర్శించారు. ఏయూ ఎన్‌సిసి అధికారి డాక్టర్ చెన్నకేశ్ మల్లేశతో పాటు 24 మంది ఎన్‌సిసి క్యాడెట్లు పరేడ్‌లో పాల్గొన్నారు. భారత వాయు సేనలో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఎన్‌సిసి (ఎయిర్ విభాగం) క్యాడెట్లకు ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు లభించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

దొంగతనాల నివారణకు భద్రతా చర్యలు తీసుకోవాలని వినతి

ఘట్‌కేసర్ ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న మాజీ వార్డుసభ్యులు దేవేందర్, కాలనీ నాయకులుల

ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న దొంగతనాల నివారణకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని 10వ వార్డు కౌ